


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 9 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 50 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

**ఐటీడీఏ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు పీవోలకే ఇవ్వాలి**

మంత్రి సీతక్క



# అడవిలో రక్తపుటేరులు

## మందుపాతర పేల్చిన మావోయిస్టులు..
## ఐదుగురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్ల మృతి
## ఒక ఆర్ఎస్సైకి తీవ్ర గాయాలు
## ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సల్స్ మృతి అని ప్రచారం







**ములుగు మే 8 (అక్షరం న్యూస్)**

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో ముగ్గురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు.. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్‌కల్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ అక్కడికక్కడే మృతిచెందారు. అనంతరం మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్‌కు బుల్లెట్ గాయమైనట్టు తెలిసింది. పోలీసుల మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో

# ఉగ్రవాద నిర్మూలనకు పూర్తి మద్దతు

## సీఎం రేవంత్ !

**హైదరాబాద్ మే 8 (అక్షరం న్యూస్)**

భారత సాయుధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సైన్యానికి సంఘీభావంగా నేడు (గురువారం) హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. భారత సైన్యానికి సంఘీభావంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుండి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించింది. కాగా, ఈ ర్యాలీలో సీఎం రేవంత్ తన భుజాన జాతీయ జెండా వేసుకొని పాల్గొనడం విశేషం.

ఈ ర్యాలీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, సీనియర్ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అలాగే, ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని భారత సైనిక దళాలకు సంఘీభావం తెలిపారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సంర్భంగా ఉగ్రవాద దాడిలో అమరులైన సైనికులకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు నివాళులర్పించారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు.




# సిద్ధమా

నిరంతరం అప్రమత్తంగా ఉండండి: మోదీ

ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా సమాచారం క్షణాల్లో తెలిసిపోవాలి

ప్రజల భద్రత ముఖ్యం.. జాగ్రత్త

తప్పుడు సమాచారాన్ని అడ్డుకోండి

సైనిక స్థావరాల భద్రతకు చర్యలు తీసుకోండి

కీలక శాఖల కార్యదర్శులకు మోదీ నిర్దేశం



# పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ధ్వంసం..

## సంచలన విషయాలను వెల్లడించిన కల్నల్ సోఫియా

**న్యూఢిల్లీ, మే8 (అక్షరం న్యూస్)**

పాకిస్తాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. %ూ%-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో పాక్ మిస్సైల్స్ నిర్వీర్యం చేసిన భారత్ పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ధ్వంసం చేసింది. పాక్ లోని కీలక నగరాలే టార్గెట్‌గా భారత్ డ్రోన్ల దాడి చేస్తోంది. అయితే, ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌పై విదేశాంగ, రక్షణ శాఖ సంయుక్తంగా ప్రెస్‌మీట్ నిర్వహించి సంచలన విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్ గురించి మహిళా అధికారి కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్‌పై జరిగిన ప్రతి దాడిని తిప్పికొట్టామన్నారు.

ఉత్తర, పశ్చిమ భారత్ లోని 15 ప్రాంతాలపై దాడులకు పాక్ యత్నించిందని అయితే వాటిని సమర్థంగా తిప్పికొట్టామన్నారు. పాకిస్తాన్ మిస్సైల్స్ పేల్చేశామని వివరించారు. లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసం చేశామన్నారు.



# ఎన్ని అప్పులున్నా..
# సంక్షేమ పథకాల అమలు

## డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం, మే8 (అక్షరం న్యూస్)**

పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన శంకుస్థాపన కార్యక్రమంలో భట్టి తో పాటు, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్య ఆరోగ్య దామోదర రాజనర్సింహం, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ% ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం సంతోషంగా ఉందని చెప్పారు.ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని సీఎం వివరించారు..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం ... ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని భట్టి చెప్పారు

మిగతా 2లో..



# అడవిలో రక్తపుటేరులు

వరంగల్ ఎంజీఎంకు తరలించారు.
గాయపడ్డ ఎస్సైను హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. కానిస్టేబుళ్ల మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం గురువారం సాయంత్రం హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్‌కు తరలించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. మరణించిన కమాండోల కుటుంబాలకు అండగా ఉంటామని డీజీపీ ప్రకటించారు. కాగా మందుపాతరపేలిన తర్వాత మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని, 8మంది మావోయిస్టులు మృతిచెందారని.. వీరిలో మావోయిస్టుపార్టీ అగ్రనేతలు చంద్రన్న, బండిప్రకాశ్ ఉన్నట్టు ప్రచారం జరిగింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. బండి ప్రకాశ్(60) అలియాస్ క్రాంతి అలియాస్ ప్రభాత్‌ది మంచిర్యాల జిల్లా మందమర్రి.

6 నెలలు కాల్పుల విరమణ పాటిస్తాం..!
మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ

రాష్ట్రంలో ఆరు నెలలు కాల్పుల విరమణ పాటించనున్నట్టు మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట గురువారం లేఖ విడుదలైంది. శాంతిచర్చలు జరపాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు జగన్ పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ, ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా వస్తోందన్నారు. సీపీఐ(ఎం), ఇతర వామపక్షాలు ఇప్పటికే ఈ డిమాండ్‌తో కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు.

## ఉగ్రవాద నిర్మూలనకు పూర్తి మద్దతుత

ఆపరేషన్ సింధూర్‌తో గుణపాఠం..

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా నిలబడాలని కోరారు. మనమందరం ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని సీఎం వ్యాఖ్యానించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై సైన్యం చేసిన దాడులు మనల్ని గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు.
మన ఆడబిడ్డల నుదిటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌తో గట్టి గుణపాఠం చెప్పిందన్నారు. మన శాంతి స్వరూపాన్ని చేతగానితనంగా భావించి%ఔ% దాడులకు పాల్పడితే, దాడి చేసిన వారికి భూమి మీద నూకలు ఉండవని స్పష్టం చేశారు.
మన దేశ సమగ్రతను సవాలు చేసే వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని.. భారత్ తలుచుకుంటే%ఔ% ప్రపంచ పటం నుండి పాకిస్తాన్‌ను తుడిచిపెట్టగలదని సీఎం రేవంత్ హెచ్చరించారు.
ఎన్నికలు ఉన్నప్పుడు రాజకీయాలు వేరే విషయం.. కానీ ఉగ్రవాదంపై పోరాటంలో దేశం ఐక్యంగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ స్వయంగా ప్రధాని మోడీని కలిసి, "ఉగ్రవాదులపై చర్య తీసుకోండి, మీకు మా మద్దతు ఉంటుంది" అని అన్నట్టు సీఎం రేవంత్ తెలిపారు.
కాగా, భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## సిద్ధమా

న్యూఢిల్లీ, మే 8: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. బుధవారం కశ్మీరులో సరిహద్దు వెంట జనావాసాలపై గుళ్ల వర్షం కురిపించిన పాకిస్థాన్.. గురువారం ఇరు దేశాల సరిహద్దుల్లో అటు చివరి నుంచి ఇటు చివరికి భారతసైనిక స్థావరాలపై దాడులకు విఫలయత్నం చేసింది. ఫలితంగా రాబోయే రోజుల్లో కశ్మీరు నుంచి కచ్ వరకూ సరిహద్దుల వెంట ఉండే ప్రజల ప్రాణాలను కాపాడడం తక్షణ కర్తవ్యంగా మారింది. ఇప్పటికే జమ్మూకశ్మీరు సరిహద్దు గ్రామాల్లో వేలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాబోయే రోజుల్లో రాజస్థాన్, గుజరాత్ సహా సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలను తరలించాల్సిన అనివార్య పరిస్థితులు తలెత్తుతాయా!? అనే సందేహాలూ వెలువడుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు రాకుండానే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇక, ఇరు దేశాల దాడుల నేపథ్యంలో బుధవారం నుంచి సోషల్ మీడియాలో రకరకాల విశ్లేషణలూ వెలువడుతున్నా యి. వీటిలో నిజాలూ అర్ధ నిజాలూ అసత్యాలూ ఉంటున్నాయి. వీటిని ఆదిలోనే అడ్డుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడుతోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రతి దాడి చేస్తే ముందుగా సైనిక స్థావరాలపైనే గురిపెట్టే అవకాశం ఉంది. గురువారం పాక్ గురి పెట్టిందీ వీటిపైనే! వాటిని కాపాడుకోవడం తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ కేంద్రంలోని వివిధ శాఖల కార్యదర్శులతో గురువారం సమావేశమయ్యారు.

జాతీయ స్థాయిలో సన్నద్ధత, వాటి ప్లానింగ్, వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయంపై ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. యుద్ధ సన్నద్ధత.. దేశ భద్రత.. ప్రథమ ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఎక్కడ ఎప్పుడు ఏమి జరిగినా క్షణాల్లో సమాచారం చేరిపోవాలని, ఇందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రంగం సిద్ధం చేయాలని నిర్దేశించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు తక్కువ సమయంలోనే కోలుకుని తిరిగి యథా ప్రకారం కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా మంత్రిత్వ శాఖలు తమ కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించుకోవాలని, అత్యవసర వ్యవస్థలు నిరంతరాయంగా పనిచేసేలా చూసుకోవాలని నిర్దేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు, అంతర్గత కమ్యూనికేషన్ ప్రొటోకాల్స్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. దేశవ్యాప్తంగా పౌర రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఫేక్‌న్యూస్, తప్పు డు సమాచార వ్యాప్తిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని నిర్దేశించారు. సైనిక స్థావరాలు వంటి కీలక వ్యవస్థల భద్రతకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రాల్లోని అధికార యంత్రాంగంతోపాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న క్షేత్రస్థాయి సంస్థలతో ఎప్పటికప్పుడు సమన్వయం కీలకమని కార్యదర్శులకు ప్రధానిసూచించారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆయా మంత్రిత్వ శాఖలు ప్రధాని మోదీకి వివరించాయి. సమావేశంలో క్యాబినెట్ సెక్రటరీ, పీఎంవో సీనియర్ అధికారులు, రక్షణ, హోం, విదేశాంగ, విద్యుత్తు, ఆరోగ్యం, టెలి కమ్యూనికేషన్లు, సమాచార ప్రసార శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు పీవోలకే ఇవ్వాలి

హైదరాబాద్, మే 8 : ఇందిరమ్మ ఇళ్ల పథకం బాధ్యతలను జిల్లాల వారీగా కలెక్టర్లు పర్యవేక్షిస్తుండగా.. ఐటీడీఏల పరిధిలో మాత్రం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ల (పీవో)కు అప్పగించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు జ్యోతిబుద్ధ ప్రకాశ్, వీపీ గౌతమ్‌లతో సమావేశమైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఐటీడీఏ పీవోలకు పంపి అర్హులను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐటీడీఏల పరిధిలో చాలా మంది పాకల్లోనే ఉంటున్నారని, వారికి మొదటి ప్రాధాన్యత కింద ఇళ్లను మంజూరు చేయించాలని సూచించినట్టు మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## పాక్ ఎయిర్ డిఫెన్స్‌పై గురి

మన యుద్ధ విమానాలకు ముప్పు తప్పించే లక్ష్యం

పాకిస్థాన్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలపై భారత్ గురిపెట్టింది. లాహోర్, రావల్పిండి, కరాచీ సహా ఏకంగా తొమ్మిది నగరాల్లోని పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై దాడులు చేసింది. చైనా నుంచి దిగుమతి చేసుకున్న హెచ్‌క్యూ 9, ఎల్‌వై 80 వంటి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాక్ వద్ద ఉన్నాయి. భారత యుద్ధ విమానాలు, క్షిపణులను అడ్డుకుని కూల్చివేయడం ఈ వ్యవస్థల లక్ష్యం. అందువల్ల భారత్ వ్యూహాత్మకంగా వీటిపై గురిపెట్టింది. సైనిక పరిభాషలో ఇటువంటి ఆపరేషన్లను 'సియాడ్' (సప్రెషన్ ఆఫ్ ఎనిమీ ఎయిర్ డిఫెన్సెస్) అంటారు. మన యుద్ధ విమానాలకు శత్రు ఎయిర్ డిఫెన్స్ నుంచి ముప్పు ఏర్పడినప్పుడు గానీ, లేదా శత్రు భూభాగంలో త్వరలో భారీ దాడులు చేయాలని భావించినప్పుడు గానీ ఈ సియాడ్ దాడులు చేస్తారు. భారత్ ఇంత పెద్దఎత్తున అనేక పాక్ నగరాల్లో సియాడ్ దాడులు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో రాడార్లు ప్రధానమైనవి. ఇవి యుద్ధ విమానాలు, క్షిపణులపైకి రాడార్ సిగ్నల్స్‌ను పంపి వాటి ఆచూకీని కనిపెడతాయి. ఆ తర్వాత క్షిపణులు వెళ్లి వాటిని అడ్డుకుని ధ్వంసం చేస్తాయి. అయితే ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల నుంచి వెలువడే రాడార్ సిగ్నల్స్ ఎదుటి విమానాల్ని కనిపెట్టేందుకే కాదు, తమ ఆచూకీ ఎదుటివారు తెలుసుకునేందుకూ ఉపయోగపడతాయి. ఇలా శత్రు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల నుంచి వెలువడే రాడార్ సిగ్నల్స్‌ను కనిపెట్టి దాడి చేసే రుద్రమ్, కేహెచ్-31పీ అనే క్షిపణులు భారత్ వద్ద ఉన్నాయి.
%వీటిలో కేహెచ్-31పీ రష్యన్‌ది కాగా రుద్రమ్ క్షిపణి దేశీయంగా రూపొందించినది. వీటితోపాటు ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసిన హరోప్ కామికాజ్ డ్రోన్లను కూడా గురువారం నాటి దాడుల్లో ఉపయోగించారు. ఇవి రాడార్ సిగ్నల్స్‌ను కనిపెట్టి ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వద్దకు చేరుకోవడంతోపాటు దానిపై ఆకాశంలో ఎగురుతూ అకస్మాత్తుగా దాడి చేస్తాయి. భారత్ ఇలాంటి 25 పైగా డ్రోన్లను




పాక్‌పైకి పంపినట్లు సమాచారం. వీటన్నింటినీ కూల్చివేసినట్టు పాక్ ప్రకటించినప్పటికీ లాహోర్‌లోని పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఈ డ్రోన్ దాడి చేయడం వీడియోల్లో స్పష్టంగా కనిపించింది. లాహోర్‌లో చేసిన దాడిలో లక్ష్యాన్ని గురి తప్పకుండా ఛేదించినట్లు భారత రక్షణ శాఖ సైతం ఒక ప్రకటనలో వెల్లడించింది.

## రంగంలో విక్రాంత్



భారత వైమానిక దళం తరువాత, ఇప్పుడు నావికాదళం కూడా రంగంలోకి వచ్చింది. అరేబియా సముద్రంలో మోహరించిన %×చీూ% విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించడం ప్రారంభించింది. నావికాదళ దాడి కారణంగా, కరాచీ ఓడరేవుతో సహా నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కరాచీతోపాటు ఒర్మారా ఓడరేవులపై క్షిపణులు ప్రయోగించింది భారత్ నావికా దళం.

రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌లోని కరాచీ, ఒర్మారా ఓడరేవులపై ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి అనేక క్షిపణులను ప్రయోగించారు. దీని కారణంగా రెండు ఓడరేవులలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడి కారణంగా, రెండు ఓడరేవు నగరాల చుట్టూ పొగ వ్యాపించింది. ప్రజలు భయాందోళనలతో తీర ప్రాంతాలను వదిలి బంకర్ల లోపలికి పరుగులు తీస్తున్నారు.

పాకిస్తాన్ నావికాదళానికి కరాచీ, ఒర్మారాలో స్థావరాలు ఉన్నాయి. వారి ఉన్నతాధికారుల ప్రధాన కార్యాలయాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు మోహరించిన చోటు ఇదే.

ప్రస్తుతం %×చీూ% విక్రాంత్

ఈ రెండు నావికా స్థావరాలను ధ్వంసం చేసేందుకు క్షిపణుల దాడిని ఉధృతం చేసింది. ఇప్పటి ఈ రెండు పోర్టు లో 60 శాతం నాశనమైనట్లు సమాచారం..

## మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో.. రూరల్ టూరిజం ప్రమోట్..

**హైదరాబాద్, మే8 (అక్షరం న్యూస్):**
: తెలంగాణ పర్యాటకం ) అంటే .. ఇప్పటి వరకూ మనకు ఎక్కువ వినిపించే పేరు ఒక్కటే.. అదే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.
120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు.

మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో...

%ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లు సందర్శించనున్న గ్రామీణ పర్యాటక ప్రదేశాల ప్రత్యేకతలు ఇవే...

బుద్ధవనం, బౌద్ధ థీమ్ పార్క్..

తెలంగాణలోని నాగార్జునసాగర్ వద్ద అమరి ఉన్న బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ధ్యానం, యోగా కార్యక్రమాలు, మైండ్ఫుల్నెస్ ప్రాక్టీస్ల ద్వారా మానసిక ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. బౌద్ధమతం పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ స్థలాన్ని తప్పక సందర్శించాలి. ప్రకృతి సౌందర్యం, నిశ్శబ్దత మనస్సును ఆత్మావలోకనం చేయడానికి అనువైన వాతావరణాన్ని ఇస్తాయి. బుద్ధవనం ఆధ్యాత్మిక పునరుజ్జీవనం మరియు స్వీయ-అన్వేషణకు ఒక పవిత్ర కేంద్రంగా నిలిచింది.

వేయి స్థంభాల గుడి..

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం యొక్క అద్భుతమైన నమూనాగా ఇది. ప్రతి సంవత్సరం వేలాది పర్యాటకులు ఈ గుడిని సందర్శిస్తారు.


వరంగల్ కోట...

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళా తోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోట యొక్క ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియజేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది.

రామప్ప గుడి...

ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. ప్రత్యేకత ఏమిటంటే, గర్భగుడి పైకప్పు తేలికైన ఇటుకలతో నిర్మించబడి, శబ్ద ప్రతిధ్వనిని మార్చే సామర్థ్యం కలిగి ఉంది. ఈ గుడి భూకంపన-నిరోధక నిర్మాణ శైలికి ప్రసిద్ధి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే పర్యాటకులు కాకతీయుల శాశ్వత కళా వైభవాన్ని తప్పక ప్రశంసిస్తారు.

## 'ఆపరేషన్ సిందూర్'కు సెల్యూట్: ఉత్తమ్



కోదాడటౌన్, మే 8 : ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యమైందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉగ్రవాదుల తొమ్మిది స్థావరాలను ఏక కాలంలో ధ్వంసం చేసి, త్రివిధ దళాలు తమ సత్తాను ప్రపంచానికి చాటడం గొప్ప విషయమన్నారు. పాకిస్థాన్‌కు ఇదే సరైన గుణపాఠం అని పేర్కొన్నారు.భారత వైమానికదళంలో పని చేసిన అనుభవం తనకు ఉందని, అందులోనూ యుద్ధ విమానాల పైలెట్‌గా యుద్ధ సమయంలో పని చేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## రాజస్థాన్, పంజాబ్‌లో హై అలర్ట్.. సిద్ధమైన క్షిపణులు..

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ గట్టిగా దెబ్బకొట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ దాడుల్లో సుమారు 70 మందికి పైగా ఉగ్రవాదులు హతమవ్వగా.. 60 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడులతో భారత్- పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా అధికారులు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్, పంజాబ్‌లో అధికారులు అప్రమత్తమయ్యారు.భారత్ దాడులను పాకిస్తాన్ (%×అఇఖ జం ౹ఖఎఅర్ఖఅ%) జీర్ణించుకోలేకపోతోంది. తిరిగి దాడులు చేయనున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో హై అలర్ట్ (%ఎఅస్త్రష్ట ఖశ్రీవతీ అఅ ఝయిర్‌ష్టుఅ ఖఅఏ౹బఅయిఎ%) ప్రకటించారు. ఈ మేరకు పోలీస్ సిబ్బందికి సెలవులు రద్దు చేయడంతోపాటు బహిరంగ సభలపైనా ఆంక్షలు విధించారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే.. వెంటనే కాల్పులు జరపాలని సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు భారత వైమానిక దళం కూడా అప్రమత్తమైంది. పశ్చిమ వాయువ్య భాగంలో యుద్ధ విమానాలు గస్తీ తిరుగుతున్న నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్ విమానాశ్రయాల్లో మే 9 వరకు విమానాల రాకపోకలను నిలిపేశారు. అదే విధంగా క్షిపణులను సైతం సిద్ధం చేశారు. పశ్చిమ సెక్టార్‌లో ఫైటర్ జెట్‌లు గస్తీ కాస్తున్నాయి. సుఖోయ్-30 %వీఖ×% జెట్‌లు గంగానగర్ నుంచి రాణ్ ఆఫ్ కచ్ వరకూ గస్తీ నిర్వహిస్తున్నాయి.భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, గంగానగర్, జైసల్మేర్, బార్మేర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా వాయిదా వేశారు. ఇప్పటికే సెలవుల్లో ఉన్న అధికారులు వెంటనే విధుల్లోకి చేరాలని ఆదేశాలు జారీ చేశారు. పాకిస్తాన్ దాడికి పాల్పడే అవకాశాలు ఉండడంతో సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసర సమయంలో వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

### అనాధలకు అన్నదానం చేసిన ఆర్టీఏ సభ్యులు సురేష్



పెద్దపల్లి టౌన్ మే 08 అక్షరం న్యూస్

రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాధలకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈసందర్భంగా అన్నదానం చేశారు అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ యూ ఐ లో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు



పెద్దపల్లి టౌన్ మే 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ అండర్ 14,19,20 సీనియర్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులతో మరియు క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం టాస్ వేసి క్రీడాకారులతో కలిసి మైదానంలో క్రికెట్ ఆడరు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు


### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 08 అక్షరం న్యూస్



మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్ర అందజేత



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పట్టణంలో నిస్సహాయ వృద్ధులకు భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ జన్మదినం సందర్భంగా గురువారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంకొకరి తోడు అవసరం లేకుండా వారి సౌకర్యం కొరకు నడవడానికి చేతి కర్రను అందజేశారు. చేతి కర్రను వృద్ధులకు అందజేయడ%శీ%, వృద్ధుల మధ్య జన్మదినాన్ని జరుపుకున్నంత సంతోషంగా ఉందని, లబ్ధిదారులు కళ్ళల్లో ఉన్న ఆనందమే నాకు ఆశీర్వాదం అవుతుందని, రాబోయే రోజుల్లో కూడా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు

### పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన.

### ప్రైవేటు హాస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి..

### ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అన్ని సౌకర్యాలు -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి మే 8 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందనీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువాం రోజున ఆరోగ్య శాఖ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది అన్నారు దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారు అన్నారు. ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ 15 నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగింది అన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేసుకునేదని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగింది అన్నారు. సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయి అన్నారు. గతంలో డెంటల్ కు సంబంధించిన పరికరాలు డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపు మొగ్గు చూపేవారని ప్రస్తుతం డెంటల్ కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు 300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా ఉన్నాయి అన్నారు. టు డి కో, ఈసీజీ తోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారు అన్నారు. నెలకు సుమారు 200 మంది గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుంది అన్నారు . ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారు అన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు , డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు ఆరోగ్య శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు గారు... పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి టెన్నిస్ బల్ క్రికెట్ అండర్ 14,19,20 సీనియర్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులతో మరియు క్రీడాకారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు.. అనంతరం క్రీడాకారులతో కలిసి మైదానంలో క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే విజయరమణా రావు గారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ ఆఫర్ ఆస్తిపన్ను బస్సుల్లో రామగుండం రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



ఎర్లీ బర్డ్ ఆఫర్ లో ఆస్తి పన్ను వసూలు చేయడంలో రామగుండం నగర పాలక సంస్థ ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లతో పోలిస్తే ప్రధమ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచింది . ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది . ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30 తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రధమ స్థానంలో , రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థలలో నాలుగవ స్థానంలో నిలిచింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెస్మెంట్లు ఉండగా మొత్తం పన్ను డిమాండ్ రూ 19 . 14 కోట్లు ఉంది. ఇందులో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండి రూ 9.7 కోట్లు వసూలయింది. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేయడంతో స్వల్ప వ్యవధిలోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ . ఓ . ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , వార్డు అధికారులు , బిల్ కలెక్టర్లను రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి , కమిషనర్ అభినందించారు.

# పాకిస్తాన్ భారత్ ఉద్రిక్తతల దృష్ట్యా రామగుండం ఎన్టిపిసి లో హై అలర్ట్





జ్యోతి నగర్ ఎన్ టి పి సి సి మే8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా, ఎన్ టి పిసి రామగుండంలో భద్రత కల్పించే బాధ్యత కలిగిన కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం భద్రతా చర్యలను గణనీయంగా పెంచింది. గురువారం గట్టి భద్రతా చర్యలు చేపట్టింది. భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి అదనపు ఆయుధాలతో మోహరించారు. డ్రోన్ దాడులను ఎదుర్కోవడం మరియు విపత్తులకు ప్రతిస్పందించడం ముప్పులకు సిద్ధం కావడానికి కేంద్ర పోలీసు దళం మాక్ డ్రిల్‌లను నిర్వహిస్తోంది. అన్ని ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లను అంకితభావంతో ఉన్న అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మరియు క్షుణ్ణంగా తనిఖీలు మరియు తనిఖీల తర్వాత సిబ్బంది కదలికలను పరిశీలిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిఘాను కొనసాగించడానికి 24 గంటలూ వాహన గస్తీ నిర్వహిస్తున్నారు. అదనంగా, సిఐఎస్ఎఫ్ విజిలెన్స్ బృందాలు వివిధ వనరుల నుండి సమాచారాన్ని చురుకుగా సేకరిస్తున్నాయి. మరియు రాష్ట్ర మరియు కేంద్ర నిఘా సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమన్వయాన్ని నిర్వహిస్తున్నాయి.

# ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు

## ఈనెల 20 సమ్మెలో సమస్త కార్మిక వర్గం పాల్గొనాలి

## మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక్క తాటిపైకి రావాలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్ ఎఫ్ సి ఎల్ లో సమ్మె నోటీసు జారీ చేశారు. ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారీ సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు దాముక లచ్చన్న, టి సి కే ఎస్అ ధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ సంబంధిత ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈనెల 20 నుంచి సమ్మె చేస్తామని వారు పేర్కొన్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ లో పనిచేసే కార్మికులందరూ ఒకరోజు మెరుపు సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఎవరు విధులకు హాజరు కావద్దని కోరారు. మోడీ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటినుండి కార్మిక చట్టాలను కాలరాస్తున్నది. నాలుగు లేబర్ కోర్లను ప్రవేశపెట్టి పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి చేస్తున్నది. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసేందుకు కొత్త చట్టాలను రూపొందించింది. ఈ విధానాల పైన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఫెడరేషన్లు స్వతంత్ర సంఘాలు అన్ని కలిసి మే 20వ తేదీన జాతీయ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కార్మికులకు ప్రయోజనాల కోసం కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల కోసం జరుగుతున్న సమ్మె. ఈ సమ్మెలో సమస్త కార్మిక వర్గం పాల్గొని మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలి. ఈ సమ్మెలో ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అంతా కూడా పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. కార్మిక వర్గం ఒకతాటిపైకి రావాలని మే 20 జరిగే సమ్మెలో నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఐ రాజేశం, శనగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రాబోయే వానాకాలం పంటలో 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ విస్తరించాలి.హార్టికల్చర్ శాఖ పని తీరు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -08 అక్షరం న్యూస్** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ పని తీరు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. 1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై జులాయి గా తిరుగుతూ అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా

**గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో లిఆపరేషన్ చబుత్రాలి బుధవారం రాత్రి నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న లి60లి మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు.లిఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...లి.ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు.??రాత్రి లి10లి గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.??తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది. యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమా దాలకు గురికావడం జరుగుతుంది. ఆపరేషన్ చభుత్రలో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి గారు తెలిపినారు. ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరి ఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..

# ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై సమీక్షా సమావేశం..

**అన్ని పరిశ్రమల ఉన్నతాధికారులతో సమీక్ష**

**అన్ని శాఖల సమన్వయంతో… యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**జ్యోతి నగర్ ఎన్ టి పి స మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు మరియు రామగుండం కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమీషనర్ ఆదేశించారు.రామగుండం కమీషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అని ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ, సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్, ఎస్ ఏ. రాజు, డిప్యూటీ. కమాండెంట్, ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమత, లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, హెచ్పీసీఎల్, రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సిఐఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక భారతీయుడు గర్వపడేలా ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసిన మోడీకి పాలభిషేకం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 8 అక్షరం న్యూస్:**

పహల్గాం ప్రాంతంలో హిందువులను మాత్రమే టార్గెట్ చేసిన ఉగ్రవాద సంస్థలపై పక్షం రోజుల్లోనే మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో బుధవారం రాత్రి ఒంటిగంట ఐదు నిమిషాల నుండి 25 నిమిషాలలో 9 నగరాలు 21 ప్రాంతాలలో 24 క్షిపణి దాడులు చేసి 80 మంది ఉగ్రవాదులను హతమార్చడం జరిగింది. పహల్గాం లో 26 మంది హిందువుల ప్రాణాలు తీసి మహిళల సింధూరాన్ని పోగొట్టుకున్న మహిళల చేతనే ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రపంచంలో మొదటిసారి ఇద్దరు మహిళా ఆర్మీ అధికారులు సోఫియా కురిషి , వ్యోమిక సింగ్ లతో ఆపరేషన్ సింధూర్ చేపట్టారు. ప్రపంచ దేశాలలో పాకిస్తాన్ ను ఏకాకిని చేసి పాకిస్తాన్ పై మెరుపు దాడి చేసి భారతీయ పౌరులు గర్వపడేలా చేసిన మోడీ గారికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్,బిజెపి నాయకులు గరుడే కిషన్, ఎలగందుల సంతోష్, చోప్పరి సదానందం,గుల్భం రాజేష్, కారుపాకల శంకర్ ,దుస్స సాయి, కొత్తగట్టు నాగరాజు, పాల శంకర్, బంగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఓదెల/ పెద్దపల్లి మే 08 (అక్షరం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి రాజయ్య గౌడ్. ఆధ్వర్యంలో కొలనూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రంలో గురువారము రోగులకు పండ్లు. బ్రెడ్లు. పంపిణీ చేశారు అదేవిధంగా. కేక్ కట్ చేసి గ్రామ కూడలిలో స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ రాజయ్య గౌడ్ మాట్లాడుతూ. పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో. అష్ట ఐశ్వర్యంతో. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని అన్నారు అదేవిధంగా. కొలనూర్ లోని హనుమాన్ ఆలయంలో లో ప్రత్యేక పూజా కార్యక్రమం చేసి ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణకు చేసిన సేవలను కొనియాడడం జరిగింది..ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు దొడ్డి స్వామి. పల్లె నవీన్. దొడ్డి సదానందం. మహమ్మద్ అఫ్జల్. జిగురు రాజేందర్. జంగం సతీష్. కంది కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి పరుగులో కఠోర సత్యాలు



ఇప్పుడు ఉద్యోగ పర్వం అంటే కార్పొరేట్ ప్రపంచమే. అన్నీ ప్రైవేట్ ఉద్యోగాలే. కాబట్టి, కార్పొరేట్ పరుగు ఇప్పుడిప్పుడే మొదలుపెట్టిన వాళ్లు, ఇప్పటికే పోరాడుతున్న వాళ్లు పని ప్రదేశాల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి కొన్ని కఠోరమైన సత్యాలు తెలుసుకుని ఉండాలి.

కష్టించి పనిచేయడమే కాదు.. జీవితంలో విజయం సాధించడానికి కష్టపడి పనిచేయడం ప్రధానం. కాకపోతే ఈ సూత్రం అన్నిసార్లూ విజయానికి హామీ ఇవ్వకపోవచ్చు. కెరీర్‌లో అభివృద్ధి చెందడానికి కష్టానికి తోడుగా ఆఫీస్‌లో మంచి నెట్‌వర్క్ ఏర్పర్చుకోవడం, తెలివిగా పనిచేయడం కూడా అవసరమవుతాయి.

ఉద్యోగ భద్రత ఉండదు.. కంపెనీలో మీరెంత కష్టపడి పనిచేసినా, విలువైన వ్యక్తి అయినా ఎప్పుడో ఓసారి ఉద్వాసన తప్పకపోవచ్చు. అందుకే, కష్ట సమయాలను ఎదుర్కోవడానికి అన్నివేళలా బ్యాకప్ ప్రణాళిక సిద్ధంగా ఉంచుకోవాలి.

నైపుణ్యాలే కీలకం.. ఉద్యోగంలో ప్రవేశించడానికి డిగ్రీ ఉపకరిస్తుంది. అయితే, కెరీర్‌లో దూసుకుపోయే విషయంలో మీ నైపుణ్యాలు, తెలివితేటలే అంతిమ నిర్ణేతలు అని గుర్తుంచుకోండి.

ఆఫీస్ రాజకీయాలు తప్పనిసరి.. ఆఫీసుల్లో రాజకీయాలను అన్నిసార్లూ తప్పించుకోవడం సాధ్యం కాదు. కాబట్టి, వాటినుంచి దూరంగా పరిగెత్తే బదులు, సహోద్యోగులతో సామరస్యం కోల్పోకుండా మీకు ఎదురయ్యే ఆటంకాలను తెలివిగా అధిగమించడం నేర్చుకోవాలి.

నెట్‌వర్కింగ్ ప్రధానం.. కార్పొరేట్ ప్రపంచంలో మీకేం తెలుసు అనే దానికంటే మీకు ఎవ్వరు తెలుసు అనే అంశం చాలా ప్రధానమైంది. కాబట్టి, మీ తోటివారితో బలమైన వృత్తిగత సంబంధాలను ఏర్పర్చుకోవాలి.

అన్నివేళలా పనినే ప్రేమించలేరు.. ఉద్యోగం అంటే ఎంత ఉత్సాహంగా ఉన్నప్పటికీ, ఎప్పుడో ఓసారి మీ పని పట్ల ఇష్టం తగ్గిపోవచ్చు. అలాంటి సమయాల్లో మీ వృత్తిలో ముందుకు సాగడానికి క్రమశిక్షణ, స్థిరత్వం ఎంతో దోహదపడతాయి.

ఒకరు కాకపోతే ఒకరు.. కొంతమంది మిమ్మల్ని కంపెనీకి అమూల్యమైన సంపదగా పేర్కొంటూ ఉండొచ్చు. అంతమాత్రాన మిమ్మల్ని వేరెవ్వరూ భర్తీ చేయలేరని అతి విశ్వాసానికి పోకూడదు. అందువల్ల అణకువగా, ఇతరులు మిమ్మల్ని అనుసరించేలా నడుచుకోవాలి. నిజాయతీగా మీ బాధ్యత నిర్వర్తించాలి. మీ విజయాలు మిమ్మల్ని అహంభావిగా మార్చకుండా జాగ్రత్తపడాలి.

జీవితం-పని సమతూకం.. కొన్నిసార్లు వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెడితేనే విజయం సిద్ధిస్తుంది. అందువల్ల పూర్తిగా పనికే అంకితం కావొద్దు. ముందుగా మీ జీవిత ప్రాథమ్యాలేంటో నిర్ణయించుకోవాలి. వృత్తితోపాటు జీవితంలోనూ విజయం సాధించాలి.

వైఫల్యాలు సహజమే.. వృత్తి జీవితంలో ఒడుదొడుకులు, ఎత్తుపల్లాలు అత్యంత సహజం. కాబట్టి, మీరు అనుకున్నట్టు జరగకపోతే కుంగిపోవద్దు. బదులుగా మీ పొరపాట్ల నుంచి నేర్చుకోవాలి. పనిలో మెరుగుపడాలి. కెరీర్‌లో ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. యోగ్యతకు తగిన జీతం.. ఉద్యోగులకు తామెంత వేతనం ఇవ్వగలమనే దాని గురించే సంస్థలు ఆలోచిస్తాయి. కాబట్టి మీకు తగిన మొత్తం గురించి యాజమాన్యంతో చర్చించాలి. మీ సామర్థ్యం గురించి మీరు విశ్వాసం కలిగించాలి.



# శుభ వాస్తు



ఇంటి ప్లాను సొంతంగా మార్చుకొని కట్టుకొనేటట్లు అయితే.. ఆ ప్లాను తీసుకోవడం ఎందుకు? మీరే ఇష్టం వచ్చిన ప్లాను వేసుకొని కట్టుకోవచ్చు కదా! ఎవరు వద్దంటారు. మీ ఇల్లు మీ ఇష్టం కదా! శాస్త్రం ప్రకారం కట్టాలి అనుకుంటే.. దానిని పూర్తిగా అనుసరించాలి. ఏదో తంతుకోసం ప్లాను తీసుకొని, అందులో ఎన్నో మార్పులు చేసి, కట్టేటప్పుడు ఎవరో చెబితే.. మళ్లీ మార్చి. కాదుకాదు.. అని ఈశాన్యం ఖాళీగా ఉండాలని.. డ్రాయింగ్ రూమును కారు పార్కింగ్ చేసి ఇల్లు కడితే.. దానికి ఔన్నత్యం ఉంటుందా? దాన్ని శాస్త్రగృహం అని అంటారా? ఆ గృహం శుభాలు కలిగిస్తుందా? 'ఎంతశాతం వాస్తు ఉండాలి?' అనేది ఏంటి? వందశాతం శాస్త్రానికి ఉంటేనే.. చెడు కర్మ ఫలితాలు అణిగిమణిగి ఉంటాయి. ఇక మీరు ఆ ప్లానులో మార్పు చేస్తే.. అందులో వాస్తు ఎలా ఉంటుంది? మీరేకాదు.. చాలామంది యజమానులు తెలిసీతెలియక మార్పులు చేస్తూ పోతుంటారు. పడమర ఖాళీ వదిలి.. అటు జాగ ఉందికదా అని మాస్టర్ బెడ్‌రూముకు అటాచ్డ్ బాత్‌రూమును పశ్చిమం స్థలంలోకి జరిపి కడుతారు. లిఫ్ట్‌ను తూర్పులో పెట్టి, దాని వెనక భాగం పూజగది చేస్తారు. వాళ్ల దృష్టిలో.. ఇది మంచిదే కదా! అనుకుంటారు. మంచి చెడ్డలు నిర్ణయించాల్సింది మనంకాదు.. శాస్త్రం! దాని పరిపూర్ణ ప్రయోగజనిత ఫలమే గృహం. అప్పుడు ఆ గృహమే సౌభాగ్య నిలయం అవుతుంది. శాతాల మీద ఆధారపడి శాస్త్రం ఉండదు. అంత పెద్ద సీసా నిండా తేనె ఉన్నా, అందులో ఒక్క నీటిచుక్క పడితే చాలు.. తేనె మొత్తం పాడైపోతుంది. లేదంటే ఆ తేనె వేల సంవత్సరాలు అయినా చెడిపోదు. అలా.. శాస్త్ర స్వభావం కూడా అంతే! మన సొంత తెలివిని దేంట్లోనూ వాడకూడదు. అది బెడిసి కొడుతుంది. ఇంటి ప్లాను ప్రకారం ఇంటి నిర్మాణం జరుగుతున్నదా? లేదా అనేది చూస్తూ ఇంటిని కట్టుకోండి. అదే మిమ్మల్ని గట్టుకు చేరుస్తుంది. మా ఇంటి బెడ్‌రూముకు ఫాల్స్ సీలింగ్ చేశాం. దానిలో మీద పిరమిడ్స్ పెట్టాం. ఇది మంచిదేకదా!?ఎక్కడో చూసి, ఏదో విని సొంత ప్రయోగాలు చేయకూడదు.

'పిరమిడ్' శక్తిమంతమైనదే! కానీ, ఆ పిరమిడ్‌లను చిన్నచిన్నవి కొని ఫాల్స్ సీలింగ్‌లో పరిచినంత మాత్రాన ఏం ఉపయోగం ఉండదు. పిరమిడ్ కప్పుతో ఒక గదిని కట్టుకొని అందులో ఉంటేనే దాని ఉపయోగం ఉంటుంది. పిరమిడ్ అనేది పంచభూతాల శక్తికి ప్రతిరూపం. అది ఆకాశం కిందే కట్టాలి. అంటే.. దాన్ని ఇండివిజ్యువల్‌గా కట్టి, ఆ గదిలో మెడిటేషన్ చేయడం లేదా టెర్రస్ మీద నైరుతి గదిని పిరమిడ్ వేసుకొని వాడటం వల్ల ప్రయోజనం ఉంటుంది. కేవలం బొమ్మలవల్ల కాదు. పిరమిడ్ గదిలో ఉండటం వేరు. పిరమిడ్ నమూనాలు ఇంట్లో పెట్టుకోవడం వేరు. అరటిపండు తింటే బలం. దాని బొమ్మను ఇంట్లో పెట్టుకుంటే కాదుకదా! ఏవైనా.. ఏదైనా శాస్త్రంతో భౌతికంగా ముడిపడినప్పుడే అవి ప్రయోజనాన్ని ఇస్తాయి. దేనినైనా తెలుసుకొని వాడాలి. దక్షిణం -పడమర రోడ్లు ఉన్న స్థలం కొనవచ్చా? ఒక్క రోడ్డుకన్నా రెండురోడ్లు ఎప్పుడూ గొప్పవే! అయితే, నైరుతి వైపు రోడ్లు.. అంటే దక్షిణం %-% పడమర రోడ్లు వచ్చినప్పుడు ఆ స్థలం పెద్దదిగా ఉండాలి. అలాగే, తూర్పు %-% ఉత్తరాలలో ఎక్కువ స్థలాన్ని ఖాళీగా వదిలి ఇల్లు కట్టాలి. ఈ రెండు వీధులలో ప్రధానమైన వీధి ఏదో చూసుకొని అందులో దక్షిణం పెద్దరోడ్డు అయితే.. ఆ దక్షిణమే సింహద్వారం పెట్టుకొని ఇల్లు కట్టాలి. మెయిన్ రోడ్డు అయితే.. పడమర ప్రధాన ద్వారం వచ్చే పశ్చిమ గృహం కట్టాలి. ఈ స్థలం నైరుతి బ్లాకు అవుతుంది కాబట్టి, జాగ్రత్తగా అన్ని విధాలుగా తెలుసుకొని ఇల్లు నిర్మించాలి. చిన్న నైరుతి స్థలం కొనకూడదు. ఏమాత్రం దిశ వంకరగా ఉన్నా, పూర్తి విదిక్కులు అయినప్పుడు అది ఎంత గొప్ప స్థలమైనా.. ఈ నైరుతి బ్లాకులో నివాసగృహం నిర్మించవద్దు. అన్ని బ్లాకులు, అన్ని స్థలాలు బాగుంటాయి. కానీ, అన్నిటికీ ఒకే పద్ధతి ఉండదు. దేని విలువలు దానివే! వాటిని కోల్పోకుండా ఇల్లు కట్టాలి. ఇంటిని వాడుకునే విధానం కూడా ముఖ్యమా? మాకు నచ్చిన గదుల్లో మేము ఉండొచ్చా? అవును. వస్తువు కన్నా.. వస్తువును వినియోగించడమే చాలా ముఖ్యం. వినియోగించడం రాని వ్యక్తి చేతిలో ఆ వస్తువుకు ప్రయోజనం సిద్ధించదు. ఇల్లు గొప్పగా శాస్త్రానికి కట్టి, ఉన్నచోటే వండుకుందామని 'నైరుతి గదిలో స్టవ్' పెట్టి వాడుకుంటే.. అది విరుద్ధ ఫలితం ఇస్తుంది. 'నా కొడుకు, కోడలు సంపాదిస్తున్నారు. మేం చేతగాని వాళ్లం!' అని 'నైరుతి పడక గదిని' కొడుక్కు అప్పగించకూడదు. రెండు డోర్లు ఉన్నాయి కదా.. మరొకటి అనవసరం అని తూర్పు ద్వారం లేదా ఉత్తర ద్వారం మూసిపెట్టి, ఇంటిని వాడుకోవద్దు. నైరుతిలో మెట్లకింద ఖాళీ జాగా వేస్టుగా ఉందనీ, అందులో లెట్రిన్ గదిని కడదామని ఆ మూలలో నిర్మాణం చేయకూడదు. ఇలా ఇల్లు కట్టడం, దాని వినియోగం తెలిసి చేయాలి. అప్పుడే మంచి జీవనం ఉంటుంది.




# శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రచారకర్తగా గుకేష్

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
భారత చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ దొమ్మరాజును తమ విద్యాసంస్థల ప్రచారకర్త(బ్రాండ్ అంబాసిడర్)గా నియమించామని శ్రీచైతన్య విద్యాసంస్థ తెలిపింది. చిన్న వయస్సులోనే గుకేష్ సాధించిన అసాధారణ విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని శ్రీచైతన్య విద్యాసంస్థల సీఈవో సుష్మ బొప్పన ఒక ప్రకటనలో తెలిపారు. గుకేష్ ప్రేరణతో తమ విద్యార్థులు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక కావడంపై గుకేష్ దొమ్మరాజు సంతోషం వ్యక్తం చేశారు. చదరంగంలో విజయానికి ముందస్తు ప్రణాళిక, వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ ఎంతో కీలకమని, పోటీ పరీక్షలకూ ఇదే విధానం అవసరమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# జాబ్‌లెస్ క్యాలెండర్!.. 16 నెలల్లో ఒక్క కొత్త నోటిఫికేషనూ ఇవ్వని కాంగ్రెస్ సర్కార్

**కాంగ్రెస్ పాలనలో 'కల్పన'గానే ఉద్యోగాల కల్పన**
**ఆరువేలిచ్చి.. 60 వేల ఉద్యోగాలిచ్చినట్టు పోజులు**
**మార్చి 30 లోపు ఖాళీల వివరాలివ్వాలని టీజీపీఎస్సీ లేఖ.. పదే పదే కోరినా స్పందించని ప్రభుత్వం!**
**ఇండెంట్ ఇవ్వకుండా నోటిఫికేషన్లకు మోకాలడ్డు!**
**ఒక్క కొలువూ భర్తీచేయని జాబ్ క్యాలెండర్‌గా రికార్డు**
**మరోవైపు రిటైర్మెంట్లతో 9 వేల ప్రభుత్వ పోస్టులు ఖాళీ**



అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో మొత్తం 20 రకాల నియామకాలకు సంబంధించిన షెడ్యూల్‌తో కూడిన జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ, ఈ ఏడాది కాలంలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరం వచ్చింది. కానీ, కొత్తగా ప్రకటించాల్సిన జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. ఇస్తే సంవత్సరం మొదట్లో జనవరిలో ఇవ్వాలి. లేదా ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1న ఇవ్వాలి. జనవరి ఒకటి పోయింది. ఏప్రిల్ ఒకటి కూడా గడిచిపోయింది. కానీ, కొత్త జాబ్ క్యాలెండర్ పత్తాలేకుండా పోయింది. ఉద్యోగాలు భర్తీచేసే టీజీపీఎస్సీ కూడా 'ఇండెంట్లు ఇవ్వండి మహాప్రభో..' అని అడిగినా ప్రభు త్వం నుంచి స్పందన లేదు. దీంతో ప్రస్తుతం భర్తీ చేయాల్సిన పోస్టులేవీ టీజీపీఎస్సీ చేతిలో లేవు. అసెంబ్లీలో ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ఇండెంట్లు టీజీపీఎస్సీకి అందలేదు.

ఈ నేపథ్యంలో కొత్తగా 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు భర్తీ చేయాల్సిన ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్‌ను రూపొందించాలని కమిషన్ నిర్ణయించింది. శాఖల వారీగా భర్తీ చేయాల్సిన ఖాళీల వివరాలను 2025 మార్చి 31లోగా సమర్పించాలని ఈ ఏడాది జనవరిలోనే ప్రభుత్వానికి టీజీపీఎస్సీ లేఖ రాసింది. 'ఏడాది కాలంలో భర్తీ చేసే మొత్తం పోస్టుల వివరాలను అందజేయండి. ఏప్రిల్‌లో కసరత్తు పూర్తిచేస్తాం. మే నెల నుంచి వరుసగా నోటిఫికేషన్లు ఇస్తాం. మళ్లీ మార్చి నాటికి ఆయా ఉద్యోగాలన్నింటినీ భర్తీచేస్తాం. మళ్లీ ఏప్రిల్‌లో మరికొన్ని ఖాళీల వివరాలివ్వండి. మళ్లీ మార్చి వచ్చే వరకు ఆయా ఉద్యోగాలను భర్తీచేస్తాం. ఇలాగే క్యా లెండర్‌ను కొనసాగిస్తాం' అంటూ ఆ లేఖలో పేర్కొన్నది. కానీ, సర్కారు నుంచి కనీస స్పందనలేదు.

ఒక్క ఇండెంట్ ఇస్తే ఒట్టు.. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చాలా పెద్ద కసరత్తు. తొలుత ఉద్యోగ ఖాళీల వివరాలను శాఖల వారీగా తేల్చాలి. అవసరమైన మేరకు కొత్త పోస్టులను మంజూరుచేయాలి. వాటికి ఆర్థిక శాఖ ఆమోదం తెలపాలి. ఆయా ఇండెంట్లు టీజీపీఎస్సీకి, ఇతర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలకు చేరాలి. ఆ తర్వాతే రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు నోటిఫికేషన్లు ఇచ్చే ప్రక్రియను ప్రారంభిస్తాయి. ఇందులో ఎక్కడ ఆలస్యం జరిగినా రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడదు. అయితే, ఇటీవలి కాలంలో ఏ ఒక్క ప్రభుత్వ శాఖలోనూ పో స్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిన దాఖలాలే లేవు. ఉద్యోగాలు కేసీఆర్‌వి.. క్రెడిట్ కాంగ్రెస్.. 16 నెలల్లో 57 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీచేసినట్టు ప్రభుత్వం చెప్తున్నది. వీటిలో కాంగ్రెస్ సర్కారు కొత్తగా భర్తీచేసింది ఆరువేల ఉద్యోగాలే! గ్రూప్-1, డీఎస్సీలు కూడా కేసీఆర్ హయాంలో విడుదలైనవే. పాత వాటిని రద్దుచేసి, కొన్ని పోస్టులను కలిపి విడుదల చేసినవే. కాంగ్రెస్ భర్తీ చేసినట్టు చెప్పుకుంటున్న ఉద్యోగాలన్నీ గతంలో కేసీఆర్ హయాంలో 2022, 2023లో నోటిఫికేషన్లు ఇచ్చినవే. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఉద్యోగాలిచ్చినట్టు ప్రభుత్వం బిల్డప్ ఇస్తున్నది. జేఎల్ నోటిఫికేషన్ దాదాపు 13 ఏండ్ల తర్వాత కేసీఆర్ సర్కారే విడుదల చేసింది. ఇటీవల ఫలితాలు ప్రకటించిన గ్రూప్-4 సహా పలు పరీక్షలను బీఆర్‌ఎస్ సర్కారు హయాంలోనే నిర్వహించారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లను కూడా బీఆర్‌ఎస్ సర్కారే విడుదల చేసింది. వాటిలో కొన్ని కోర్టు కేసుల కారణంగా నిలిచిపోగా, ఇటీవల న్యాయస్థానాల్లో చిక్కుముడులు వీడటంతో ఇప్పుడు నియామకపత్రాలిచ్చి తామే ఇచ్చినట్టు కాంగ్రెస్ సర్కారు చెప్పుకుంటున్నది.

ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని క్యాలెండర్ ఇదే.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇప్పటివరకు విడుదలకాలేదు. ఈ విధంగా ఒక్క నోటికేషన్ కూడా ఇవ్వని జాబ్ క్యాలెండర్‌గా రికార్డులకెక్కింది. అక్టోబర్‌లో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్ ఇస్తామన్నారు. కానీ, ఇవ్వలేదు. విద్యుత్తు సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీచేయాల్సి ఉండగా, అదీ జాడలేదు. జాబ్ క్యాలెండర్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో కేవలం ప్రకటన మాత్రమే చేసి చేతులు దులుపున్నారు. యూత్‌కు ధోకా.. అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించింది. దీనిని మ్యానిఫెస్టోలో సైతం పొందుపరిచింది. అయితే, ఒక్క హామీని కూడా ఈ 16 నెలల్లో నెరవేర్చలేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి, అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు తదితర హామీలేవీ అమలు కాలేదు. తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అటకెక్కింది. ఆఖరుకు ఏడాదిలో ఒక్కసారి మాత్రమే ఫీజు వసూలు చేస్తామన్న హామీని కూడా నిలబెట్టుకోలేదు. టెట్, డీఎస్సీ వంటి పరీక్షలకు రూ.వెయ్యి, రూ.రెండువేల ఫీజులు వసూలు చేసింది. ఉద్యోగాలు 'కల్పనే'నా?.. రాష్ట్రంలో అమలవుతున్న పరిపాలనా సంస్కరణలకు అనుగుణంగా కొత్త పోస్టులను మంజూరు చేయడంలేదు. దీంతో కొత్త ఉద్యోగాల కల్పన అనేది 'కల్పన'గానే మిగిలిపోతున్నది. పలు కీలక శాఖలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నది. ముఖ్యంగా కొత్త జిల్లాల్లో హెచ్‌వోడీ పోస్టులు, క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరుచేయలేదు. అర్థగణాంక శాఖ డైరెక్టరేట్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖల పునర్వ్యవస్థీకరణ ఇప్పటికీ జరగలేదు. మహిళా శిశు సంక్షేమ శాఖదీ ఇదే పరిస్థితి. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలకు మున్సిపల్ ఇంజినీర్ పోస్టులను మంజూరు చేయలేదు. నీటి పారుదల శా ఖలో కొత్త డివిజన్లలో 36 డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను మంజూరుచేయాల్సి ఉన్నది. కొన్ని శాఖల్లో క్యాడర్ స్ట్రెంత్‌ను విభజించలేదు. విద్యాశాఖలో అన్నీ జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయలేదు. ఇంటర్ విద్యాధికారుల పోస్టుల్లేవు. నోడల్ అధికారులతోనే నెట్టుకొస్తున్నారు. ఇటీవల కొత్తగా ఏర్పాటుచేసిన కొన్ని కాలేజీలకు పోస్టులను మంజూరుచేయలేదు.

ఖాళీలున్నా నియామకాలు గుండుసున్నా..సంవత్సర కాలంలో తొమ్మిది వేల మంది ఉద్యోగ విరమణ పొందారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో తొమ్మిది వేల మంది రిటైర్‌కానున్నారు. ఇవన్నీ ఖాళీలే. పైస్థాయి పోస్టులు ఖాళీ అయితే, కింది వారికి ప్రమోషన్లు ఇవ్వాలి. దీంతో కిందిస్థాయి పోస్టులు ఖాళీ అవుతాయి. వాటిని భర్తీ చేసుకోవచ్చు. ఒకవైపు, పోస్టులు ఖాళీ అవుతున్నా రిక్రూట్‌మెంట్లు లే వు. రిటైరైన వారినే మళ్లీ కన్సల్టెంట్, కాంట్రాక్ట్ పేరిట కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. 'పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఈ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తూనే ఉన్నాయి. అది ఏ స్థాయికి వెళ్లిందంటే.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం ధర్నాలు చేసిన పరిస్థితి నుంచి.. నోటిఫికేషన్లు చాలిక ఆపండంటూ నిరుద్యోగ యువతీ, యువకులు ఆందోళనలు చేసే పరిస్థితికి వచ్చింది. నోటిఫికేషన్లు పెద్దఎత్తున వస్తున్నాయి. ఒకదానికి, మరోదానికి గ్యాప్ ఇవ్వండి అని డిమాండ్ చేసే పరిస్థితి నెలకొన్నది. మార్చి 31లోగా శాఖల వారీగా ఉద్యోగ ఖాళీల వివరాలివ్వండి. రాబోయే ఏడాదిలో ఏ శాఖలో ఎన్ని పోస్టులను భర్తీ చేయవచ్చో ఆ వివరాలు సమర్పించండి. నోటిఫికేషన్లు ఇచ్చేందుకు మేం ఏర్పాట్లు చేసుకుంటాం. మే నుంచి వరుసగా నోటిఫికేషన్లు ఇస్తాం. ఇది ప్రభుత్వానికి టీజీపీఎస్సీ రాసిన లేఖ రాజీవ్ యువ వికాసం ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన మాట ఇది. ఒకవైపు.. నోటిఫికేషన్లు ఎక్కువై నిరుద్యోగులే వద్దంటున్నారని మాటలుమరోవైపు.. ఖాళీల వివరాలు ఇవ్వకుండా నోటిఫికేషన్లకు పరోక్షంగా మోకాలడ్డుఇదీ కాంగ్రెస్ సర్కారు రీతి! ద్వంద్వనీతి!

# రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్.. రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



'స్మార్టర్ లివింగ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమి పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 6ఎన్ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీం128జీబీ ధర రూ.12,999, 6జీబీం128జీబీ ధర రూ.13,999, 8జీబీం128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10..శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000%ఖ% టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ ధర, ఫీచర్లు..రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.గార్మెంట్ స్టీమర్.. 1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.మరో కొత్త ఆప్షన్..వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.




# వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లూ రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 – 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

# ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



# లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీ తోటే



### ట్రినిటీ విద్యసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి టౌన్ మే 08 అక్షరం న్యూస్

విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు పెద్దపల్లిలో గురువారం సాయంత్రం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థులకు ఫేర్వెల్ డే విలోర-2కే25 వింగ్స్ సార్ రెడీ టు ఫ్లై మరియు కళాశాల వార్షికోత్సవం కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి చైర్మన్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మరియు విభాగధిపతులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు తమ యొక్క కళాశాల 2008లో స్థాపించిన వాటి నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ తమ యొక్క కళాశాల నాకు అక్రిడేషన్ పొందడం జరిగిందని అంతేకాకుండా యూజీసీ మరియు జేఎన్టీయూచే అటానమస్ హెూదా పొందడం జరిగిందని తద్వారా మార్మూల ప్రాంతాలు ఉన్న విద్యార్థులందరికీ విలువలతో కూడిన విద్యను అందించడానికి ఇది దోహదపడుతుందని దీనిని ఈ ప్రాంత విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గమనించి తమ యొక్క కళాశాలనే ఆదరించవలసిందిగా కోరారు ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని దానికోసం ప్రశాంత్ రెడ్డి కార్యాచరణలో మే' నెల చివరి వారంలో పొలు జాతీయ కంపెనీలతో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తామని అందులో తమ కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థులకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అన్నారు దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్ ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులను ఎంతో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు దీనికి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని నిరంతర తపనతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పరిశ్రమల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర మరియు అవకాశాలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు ఈసందర్భంగా బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ ఏవో సురేష్ రాజిరెడ్డి చొప్పరి వంశీ ఈఈఈ డాక్టర్ నటరాజ్ ఈసిఈ హెచ్ ఓడి ప్రభాకర్ సిఎస్ఈ హెచ్ఓడి స్వాతి హెచ్ఎస్ హెచ్ఓడి పద్మిని ఎంబీఏ హెచ్ ఓడి డాక్టర్ ఆరిఫ్ తో పాటు పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సిద్ధం కావాలి పంచాయతీ అధికారి





ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య హాజరు హాజరయ్యారు ఈ సందర్భంగా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అదేవిధంగా గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ పనులు ఒకటి బండిగా అమలు చేయాలని అదేవిధంగా సిగ్రిగేషన్ షెడ్ నిర్వహణ వర్మీ కంపోస్టు తయారీ పీఎం విశ్వకర్మ పొడి చెత్త అమ్మకం

గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇన్సూరెన్స్ రెన్యువల్ గ్రామపంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ చేయించడం వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్న సందర్భంగా ప్రజలకు ఇబ్బంది పెట్టకుండా మంచినీటి సమస్యలు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఇన్ టైం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారికి రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూలు

పగటి బంద్ గా నిర్వహించాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల పంచాయతీ అధికారి పాల్గొన్నారు.

# కవి మరియు చిత్రకారుడికి ఘన సన్మానం

ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామానికి చెందిన చిత్రకారుడు మరియు కవి ఆయన బ్రాహ్మణపల్లి రవీంద్ర చారి కి తెలుగు భాష చైతన్య సమితి సాక్ష్య సాధన ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా తెలుగు భాషా సదస్సు కవి సమ్మేళనం నిర్వాహకులు బడే సాబ్ ఆధ్వర్యంలో రవీంద్ర చారి కి కవి రచయిత ఎన్వి రఘువీర ప్రసాద్ చేతుల మీదుగా జన సన్మానం అందుకున్నారు

తెలుగు భాషకు పట్టాభిషేకం తెలుగు భాష చైతన్య సమితి లక్ష్య సాధన ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా తెలుగు భాష సదస్సు, కవి సమ్మేళనం నిర్వాహకులు బడే సాబ్ ఆధ్వర్యంలో 500 మంది కవుల తో హైదరాబాద్ త్యాగరాజ్యసభ కళావెంకట దీక్షితులు ప్రాంగణం , 5 వేదికల్లో లో కవి సమ్మేళనం నిర్వహించినారు. కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారుడు గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర




చారి కవి సమ్మేళనం లో పాల్గొని "యువత" అనే కవిత చదివి వినిపించగా తెలుగు భాషకు పట్టాభిషేకం కు ముఖ్యఅతిథిగా కవి రచయిత ఎన్వి రఘువీర ప్రతాప్ చేతుల మీదుగా ఘన సన్మానం అందుకున్నారు కార్యక్రమంలో తెలుగు భాష చైతన్య సమితి నిర్వాహకులు కవులు , కవయిత్రులు తదితరులు పాల్గొన్నారు

# సిబి అధికారిగా బెదరింపులు

### కూపీ లాగితే లేడీ పోలీస్ పాత్ర ఉన్నట్లు గుర్తింపు

విశాఖపట్నం,మే8(అక్షరం న్యూస్)

విశాఖపట్నంలో నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించాడు.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటూ..రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుని.. మీ ఆఫీస్‌లో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.. అయితే, ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన అతడిని విశాఖ పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి.. నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఊహించని ట్విస్ట్ వచ్చింది. నకిలీ ఏసీబీ వెనుక కిలాడీ లేడీ ఖాకీ ఉన్నట్టుగా అధికారులు చెబుతన్నారు.. ఆ కిలాడీ లేడీ ఖాకీ ఎవరో కాదు.. గతంలో నోట్ల మార్పిడి కేసులో సంచలనంగా మారిన రిజర్వుడు ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. ఈ ఘటనతో లేడీ పోలీస్ స్వర్ణలత తన తీరు మార్చుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. సస్పెండ్ అయ్యి జైలుకి వెళ్లొచ్చినా ఆమె వ్యవహార శైలిలో మార్పురాలేదు. మధురవాడ సబ్ రిజిస్టర్‌ను బెదిరించిన కేసులో ఈమె పాత్ర ఉందని తేల్చారు పోలీసులు... నకిలీ ఏసీబీ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని డబ్బుల కోసం ఈ ఆగడాలకు దిగారట.. సుధాకార్ కాల్ లిస్ట్ ఆధారంగా స్వర్ణలత బండారం బట్ట బయలు అయినట్టు- అయ్యింది.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్వర్ణలత.. ఈవ్యవహారంలో వెలుగు చూడడంతో కిలేడీ లేడీ పోలీస్ పరారీలో ఉన్నారు. దీంతో, స్వర్ణలత కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి మే08(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామానికి చెందిన అనవేనీ సంతోష్ పద్మ ల కుమార్తె అక్షయ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# పెళ్లి వధువుకు పుస్తె మట్టెలు అందజేత



ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో పాడి రైతు అనవేని సంతోష్ పద్మ ల కుమార్తె అక్షయ వివాహానికి కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల సంఘం తరఫున పుస్తె మట్టెలుఅందజేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరెక్టర్ మినపల సుధాకర్ రావు మేనేజర్ సుధాకర్ ఆర్గనైజర్ దుర్గ ప్రసాద్ గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు యాదగిరి స్వామి ఇంచార్జ్ అనవే నీ లత మోహన్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ బండి శ్రీధర్ పిట్టల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 08 : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి గుర్తుతెలియని రైలు కిందపడి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది.జిఆర్పి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన కె అజయ్ అనే వ్యక్తి బతుకుదెరువు కోసం జనగామకు వచ్చి గత కొంతకాలంగా దయా నిలయం ఎదుట గల పెట్రోల్ పంపులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మానసికంగా ఇబ్బందులకు గురై జీవితంపై విరక్తి చెంది నిడిగొండ శివారులో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు

# ఎసౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

### విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

న్యూఢిల్లీ,మే8 అక్షరం న్యూస్) భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు- తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

# బలూచీలో వరుస దాడులు

### ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

ఇస్లామాబాద్, మే8అక్షరం న్యూస్

బీఎల్‌ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్‌ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్‌ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్‌ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్‌ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్‌ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

- ఇరాన్ విదేశాంగ మంత్రి ఢిల్లీకి చేరిక

న్యూఢిల్లీ,మే8 అక్షరం న్యూస్



భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ దేశ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఇండియాకు వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన భారత్‌కు విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న 20వ ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొనను న్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ- అవ్వనున్నారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ.. అరాగ్చీకి సాదర స్వాగతం పలికింది. ఈ నేపథ్యంలోనే జై శంకర్ తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ' విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీకి సాదర స్వాగతం. ఆయన ఢిల్లీలో జరుగుతున్న ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొనడానికి వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు అవుతోంది. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలను రివ్యూ చేసుకుని, మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తాం' అని వెల్లడించారు.ఇక, ఈ కార్యక్రమం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరగనుంది. పలు కీలక విషయాలపై రెండు దేశాల మంత్రులు చర్చించే అవకాశం ఉంది. ట్రేడ్, ఎనర్జీ, కనెక్టివిటీ-తో పాటు- రీజనల్ కోఆపరేషన్‌పై చర్చ జరగనుంది. కాగా, అరాగ్చీ ఇరాన్ విదేశాంగ మంత్రిగా 2024లో బాధ్యతలు చేపట్టారు. విదేశాంగ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియా రావటం ఇదే మొదటి సారి. ఈ రోజు జాయింట్ కమిషన్ మీటింగ్ అయిపోగానే ఆయన రాష్ట్రపతి భవన్ వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది మర్మును కలవనున్నారు.

# పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది



సూర్యాపేట : జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులు చేశారు. ఈ దాడిలో 26 మంది అన్యాయంగా చనిపోయారు. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. పాకిస్తాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్‌మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చెప్పినట్లుగానే పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.

ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురింపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# పివోకె స్వాధీనంతో పాక్‌కు బుద్ది చెప్పాలి !

మే8అక్షరం న్యూస్



ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్దిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్దిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ది చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ది చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాంయగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్దమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ద ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్దంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్దిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ది మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ది మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ది చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు.. ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

# పాక్‌తో సరిహద్దుల వద్ద నిఘా

- రాజస్థాన్ సరిహద్దు మూసివేత
- వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ,మే8అక్షరం న్యూస్



ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘుర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం



## టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్‌గా టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్‌కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్ ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. 'టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్‌లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్‌ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం' అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్‌కాస్ట్‌లో 2023 వన్డే వరల్డ్‌కప్ హార్ట్‌బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. 'అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్‌కప్ కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది' అని వరల్డ్ కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్‌కాస్ట్‌లో ఫ్యూచర్ ప్లాన్ గురించి అడగ్గా హిట్‌మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్ అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుం టున్నావా అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ 'కచ్చితంగా' అంటూ జవాబిచ్చాడు. '2027 వన్డే వరల్డ్‌కప్‌లో ఆడాలని నా మనసు లో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది' అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్‌పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. 'టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటి కిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూమర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉం టుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు.

# అర్ధంతరంగా నిలిచె



- నేటి మ్యాచ్
- లఖ్‌నవూ, బెంగళూరు
- వేదిక : లఖ్‌నవూ, రా.7.30 నుంచి
- ఐపీఎల్‌పై నీలినీడలు
- ఉద్రిక్తతల నేపథ్యంలో పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ రద్దు
- 10.1 ఓవర్లపాటు సాగిన ఆట

ధర్మశాల: ఐపీఎల్ చరిత్రలోనే ఎన్నడూ చూడని అరుదైన ఘటన ఇది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మ్యాచ్ భద్రతా కారణాల రీత్యా మధ్యలోనే ఆగింది. గురువారం రాత్రి జమ్మూ, పఠాన్‌కోట్‌లపై పాక్ దాడులకు తెగబడింది. దీంతో ముందు జాగ్రత్తగా ధర్మశాలలో బ్లాక్‌అవుట్ ప్రకటించగా, ఇక్కడే జరుగుతున్న మ్యాచ్‌ను కూడా అర్ధంతరంగా రద్దు చేశారు. వాస్తవానికి పంజాబ్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్లపాటు సజావుగానే సాగింది. ఆ తర్వాత ఒక్కసారిగా స్టేడియంలోని ఓ ఫ్లడ్‌లైట్ ఆఫ్ అయ్యింది. మొదట ఏదైనా సమస్య వచ్చిందేమోనని అంతా భావించారు. కానీ కాసేపటికే మరో రెండు ఫ్లడ్‌లైట్లను ఆపేయడంతో స్టేడియంలో చీకటి నెలకొంది. అప్పటికే ఆటగాళ్లతో పాటు అంపైర్లు కూడా మైదానం వీడారు. అలాగే స్టేడియంలోని ప్రేక్షకులను కూడా బయటికి వెళ్లాల్సిందిగా అధికారులు కోరారు. ఈ క్రమంలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది పర్యవేక్షించారు. మరోవైపు పటిష్ట భద్రత మధ్య ఇరు జట్ల ఆటగాళ్లను స్టేడియం నుంచి హోటళ్లకు తరలించారు.

ఈ మ్యాచ్ ఆగే సమయానికి పంజాబ్ 10.1 ఓవర్లలో 122/1 స్కోరుతో ఉంది. ప్రియాన్ష్ ఆర్య (34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 70), ప్రభ్‌సిమ్రన్ (28 బంతుల్లో 7 ఫోర్లతో 50 నాటౌట్) అర్ధసెంచరీలు సాధించారు.


ఓపెనర్ల జోరు: వర్షం కారణంగా ఈ మ్యాచ్ గంట ఆలస్యంగా ఆరంభమైంది. అయితే టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటింగ్‌కే మొగ్గు చూపింది. కెప్టెన్ శ్రేయాస్ నిర్ణయాన్ని ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య వమ్ము చేయలేదు. డీసీ బౌలర్లను చెడుగుడు ఆడేస్తూ పరుగుల వరద పారించారు. ఆర్య ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను ఫోర్లుగా మలచగా.. అటు ప్రభ్ మూడో ఓవర్‌లో మూడు ఫోర్లు రాబట్టాడు. ఇక చమీర ఓవర్‌లో ఆర్య మరింతగా చెలరేగడంతో 6,4,4తో 18 రన్స్ సమకూరాయి. అయితే ఆరో ఓవర్‌లో పేసర్ నటరాజన్ కేవలం నాలుగు పరుగులే ఇచ్చినా అప్పటికే పవర్‌ప్లేలో 69 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. ఆ తర్వాత ఆర్య ఓ సిక్సర్‌తో 25 బంతుల్లోనే తన అర్ధసెంచరీని పూర్తి చేశాడు. కుల్దీపను కూడా వదలకుండా తను పదో ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదగా.. ప్రభ్ ఓ ఫోర్‌తో వరుసగా నాలుగో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. పదో ఓవర్‌లోనే స్కోరు 122కి చేరిన వేళ.. పేసర్ నటరాజన్ ఈ ప్రమాదకర జోడీని విడదీశాడు. 11వ ఓవర్‌తో తొలి బంతికే ఆర్యను అవుట్ చేశాడు. ఆ వెంటనే శ్రేయాస్ క్రీజులోకి రావడం.. ఫ్లడ్‌లైట్లను ఆపివేయడం జరిగింది. కాసేపటికే అంపైర్లు, ఆటగాళ్లు మైదానం వీడారు.

### సాంకేతిక కారణమన్న బీసీసీఐ

బీసీసీఐ మాత్రం స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్ సమస్య కారణంగా ఓ ఫ్లడ్‌లైట్‌లో లోపం తలెత్తిందని, అందుకే మ్యాచ్‌ను రద్దు చేశామని ప్రకటించింది.

### లీగ్ కొనసాగేనా?

పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ కొనసాగింపుపై సందిగ్ధత నెలకొంది. గురువారం ధర్మశాలలో మ్యాచ్ ఇన్నింగ్స్ మధ్యలోనే ఆగిపోవడం పరిస్థితి తీవ్రతను చాటిచెబుతోంది. అలాగే లీగ్‌లో విదేశీ ఆటగాళ్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. వారి భద్రతను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వారు తమ ఆందోళనను బీసీసీఐకి తెలియజేశారు. ఇదే విషయమై బోర్డు అత్యవసరంగా సమావేశమైంది. సరిహద్దులో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. మ్యాచ్‌ల కోసం ఆటగాళ్లంతా వివిధ ప్రాంతాలకు ప్రయాణించడం ఏమేరకు క్షేమకరమనేది బోర్డు ఆలోచిస్తోంది. కొన్ని నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయడంతో సదరు జట్ల ఆటగాళ్లను మ్యాచ్‌ల వేదికలకు తరలించడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. ఈ పరిస్థితుల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడం సబబేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. మరి.. బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



## కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?

### ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది.ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి.

## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్

### వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీ గాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.

## ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదికలో మార్పు

2025 ఐపీఎల్‌లో మే 11న ధర్మశాల వేదికగా జరగనున్న ముంబయి ఇండియన్స్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌పై 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పడింది. దేశంలో టెన్షన్ వాతావణం నెలకొన్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉత్తర భారత్‌లో ధర్మశాల సహా పలు ఎయిర్‌పోర్ట్‌లను తాత్కాలికంగా మూసివేసింది. దీంతో ముంబయి-పంజాబ్ మ్యాచ్ మారింది.మే 11న జరగాల్సిన ఈ మ్యాచ్‌ను ఐపీఎల్ నిర్వాహకులు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియానికి షిఫ్ట్ చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ఈటీవీ భారత్‌తో తెలిపారు. దీంతో మ్యాచ్ నిర్వాహణపై క్లారిటీ వచ్చేసింది.

## సడెన్‌గా రిటైర్మెంట్ ఎందుకు- రోహిత్ మనసులో ఏముంది?

క్రికెట్ అభిమానులు ఓవైపు ఐపీఎల్ ఎంజాయ్ చేస్తుండగా, మరో వైపు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్?కు గురిచేశాడు. సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించాడు. అయితే రోహిత్ శర్మ లాంటి స్టార్ ప్లేయర్ అభిమానుల మధ్య వీడ్కోలు తీసుకుంటే బాగుండేదని పలువురు అభిప్రాయడుతున్నారు. హఠాత్తుగా ఇంత పెద్ద నిర్ణయం ఎందుకు తీసుకున్నాడోనని ఫ్యాన్స్? కూడా షాక్?లో ఉండిపోయారు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్? ఆఖరి మ్యాచ్?లో రోహిత్ స్వయంగా జట్టులోంచి తప్పుకున్నాడు. దీంతో అప్పుడే తన రిటైర్మెంట్?పై ప్రచారం జరిగింది. రోహిత్ టెస్టు కెరీర్ ముగిసిందని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారాన్ని రోహిత్ ఖండించాడు. తనలో ఇంకా క్రికెట్ ఉందని, మరికొన్ని రోజులు ఆడాలని అనుకుంటున్నానని స్పష్టం చేశాడు. ల్యాప్‌ట్యాప్‌లు, పేపర్, పెన్నులను ముందు పెట్టుకొనేవారు తన రిటైర్మెంట్ నిర్ణయించలేరని ఘాటుగా చెప్పాడు.రోహిత్ ఇటీవల ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?తో మాట్లాడాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో తన ప్రదర్శనపై స్పందించాడు. జూన్?లో జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో అత్యుత్తమంగా ఆడేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. అలాగే బీసీసీఐ రీసెంట్?గా రిలీజ్ చేసిన సెంట్రల్ కాంట్రాక్ట్?లోనూ రోహిత్?కు %ూ%ం కేటగిరీలో ఉంచారు. దీంతో ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మనే కెప్టెన్?గా ఉంటాడని అభిమానులు దీమాతో ఉన్నారు. అంతలోనే హిట్?మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటించి షాక్?కు గురిచేశారడు.అయితే రెండేళ్లుగా టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన ఆకట్టుకునే స్థాయిలో లేదు. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్?తో వైట్?వాష్, ఆ తర్వాత ఆస్ట్రేయాతో సిరీస్ ఓటమి రోహిత్?ను మరింత కుంగదీశాయి. దీంతో 2025 డబ్ల్యూటీసీలో భారత్ ఫైనల్?కు చేరలేకపోయింది. ఇక రోహిత్ వయసు (38), ఫామ్?ను దృష్టిలో ఉంచుకొని 2025-27 డబ్ల్యూటీసీ కొత్త టోర్నీని నూతన కెప్టెన్?లో ఆరంభించాలని బీసీసీఐ భావించింది.ఈ విషయాన్నే రోహిత్?కు కూడా చెప్పిందట. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో తనను కెప్టెన్సీ నుంచి తప్పించనున్నట్లు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కెప్టెన్ కానప్పుడు ప్లేయర్?గా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లడం ఎందుకని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. అందుకే గౌరవప్రదంగా తప్పుకోవడమే మేలని రోహిత్ టెస్టులకు గుడ్? బై చెప్పి ఉండవచ్చు!

## వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర

### మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా

చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన కీలక మ్యాచ్ లో ఓడిన బాధలో ఉన్న కోల్ కతా నైట్ రైడర్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంత రకరంగా సిగ్నల్ చేసినందు కుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు.

## నా మహాభారతంలో నేనే కృష్ణుడిని


**మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్**




మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటు న్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతంఎలాతీస్తారన్న ఆసక్తి నెలకొంది.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

**జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్**






పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్యాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

## ఇట్స్ న్యూ బిగినింగ్..సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

# పిల్లలను కనడం...ఓ పెద్ద టాస్క్: దీపిక

బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క-టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.



# నవ్వించడమే సింగిల్ లక్ష్యం

'మొదటి నుంచి చివరి వరకూ ప్రేక్షకుల్ని నవ్వించాలనే లక్ష్యంతో తీసిన సినిమా 'సింగిల్'. కథ, స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది. ఇంటర్వెల్, క్లైమాక్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుంది. ఈ కథ ఆద్యంతం హాస్యంతో నవ్విస్తుంది...

**నవ్వించడమే సింగిల్ లక్ష్యం**

'మొదటి నుంచి చివరి వరకూ ప్రేక్షకుల్ని నవ్వించాలనే లక్ష్యంతో తీసిన సినిమా 'సింగిల్'. కథ, స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది. ఇంటర్వెల్, క్లైమాక్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుంది. ఈ కథ ఆద్యంతం హాస్యంతో నవ్విస్తుంది. వ్యంగ్యం, వినోదం కలబోసిన సినిమా ఇది' అని శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి నిర్మించారు. శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు.
ఆద్యంతం వినోద ప్రధానంగా సాగే ప్రేమకథా చిత్రమిది. ముక్కోణపు ప్రేమకథలతో ఇప్పటివరకూ చాలా సినిమాలు వచ్చాయి. కానీ ఇందులో దర్శకుడు సరికొత్త కోణంలో కథను ఆవిష్కరించిన తీరు ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. యువతకు చాలా బాగా నచ్చుతుంది. పాత్రల తాలూకు భావోద్వేగాలను ప్రేక్షకులు అనుభూతి చెందుతారు. కుటుంబంతో కలసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది.
గీతా ఆర్ట్స్‌లో సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నా. కార్తీక్ రాజు కథ చెప్పినప్పుడు మంచి ఎంటర్‌టైనర్ అవుతుందనిపించింది. వెన్నెల కిశోర్ ముఖ్య భూమిక పోషించారు. ఈ సినిమాలో నా బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుంది. సినిమాను పూర్తిగా హైదరాబాద్‌లో చిత్రీకరించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌ని ఇంత కొత్తగా ఎవరూ చూపించలేదు. విశాల్ చంద్రశేఖర్ హై ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. వేల్‌రాజు సినిమాటోగ్రఫీలో హైదరాబాద్‌ని కొత్తగా చూడబోతున్నారు. కేతిక శర్మ, ఇవానా నటన ప్రేక్షకులను అలరిస్తుంది. వారి పాత్రల్లోని భిన్నఛాయలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతాయి.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609